

# 17. కోడిపిల్ల




## పాఠం

కింది బొమ్మలను చూడండి.

1




2




3



4




5



6





## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని బొమ్మలను చూసి కథ చెప్పండి.

(ఆ) తప్పిపోయిన కోడిపిల్ల ఎందుకు భయపడిందో చెప్పండి.

(ఇ) కోడిపిల్లను కాపాడాలని కుక్క ఎందుకు అనుకొంది?

(ఈ) కథలో ఎవరు మంచివారు? ఎందుకు?








## చదవండి

(అ) కింది పేరా చదవండి. సొంత మాటల్లో చెప్పండి.

సాయంత్రం బడి వదిలారు. శివ ఇంటికి బయలుదేరాడు. దారిలో ఒక కుక్కపిల్ల కాలికి గాయమై మూలుగుతూ కనిపించింది. శివ కుక్క పిల్లను ఎత్తుకొని ఇంటికి తీసుకెళ్లాడు. దాని గాయానికి మందువేసి కట్టు కట్టాడు. అన్నం పెట్టాడు. పాలు పోశాడు. రెండు రోజుల్లో కుక్కపిల్ల గాయం మానిపోయింది. శివకు ఆనందం కలిగింది. రోజూ సాయంత్రం శివ కుక్కపిల్లతో ఆడుకొనేవాడు. శివకు అదంటే ఇష్టం. దానికి శివ అంటే ఇష్టం.

(ఆ) బొమ్మలతో కలిపి కింది పేరా చదవండి. జవాబులు చెప్పండి.

ఒక రోజు ఒక  ఒక  ను పట్టుకుంది.  నోటిలోని  జారిపోయింది.  ఏదని   ను అడిగింది. నాకు తెలియదు  ను అడగమంది.  నాకు తెలియదు  ను అడగమంది.  నాకు తెలియదు  ను అడగమంది. దానిని అడిగితే నీ పొట్టలో ఉంటుంది చూసుకో పో! అంది.

1. కొంగ ఏం పట్టుకున్నది?
2. కొంగ ముందుగా ఎవరిని అడిగింది?
3. ఎలుక ఎవరిని అడగమన్నది?
4. ఏనుగు ఏమని చెప్పింది?
5. నీటిలో నివసించే జంతువుల పేర్లు చెప్పండి.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది వాక్యాలు చదవండి. వరుసలో రాయండి.





- కాకి గుడ్లు పెట్టింది. ..............................
- కాకి పుల్లలు ఏరింది. ..............................
- గుడ్లను పొదిగింది. ..............................
- గూడు కట్టింది. ..............................
- పిల్లలు చేసింది. ..............................
- ఎగిరిపోయాయి. ..............................
- పిల్లలకు రెక్కలు వచ్చాయి ..............................




## రాయండి

(అ) కింది బొమ్మలను, పదాలను కలిపి చదవండి. రాయండి.

1.  కాటుకు  దెబ్బ. ..............................
2. కొనేది  కొసరేది . ..............................
3. గోరంత  కొండంత వెలుగు. ..............................
4. ఎంత  కు అంతగాలి. ..............................
5.  కు  కుట్టినట్లు. ..............................

© SCERT not to be republished

(ఆ) కింది బొమ్మను చూడండి. ఏమేమి ఉన్నాయో రాయండి.



ఉదా: ఉట్టి ..........

..........

..........

..........

..........

..........

..........

..........

(ఇ) పైన రాసిన పదాలతో వాక్యాలు రాయండి.

..........

..........

..........

..........

..........

(ఈ) కోడి గురించి రాయండి.



..........

..........

..........

..........

..........

..........

..........


..........



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

**(ఈ) కింది బొమ్మలోని కుక్క, కోడి ఏం మాట్లాడుతున్నాయో రాయండి.**



కుక్క ..........................................................

..............................................................

కోడి ..........................................................

..............................................................

కుక్క ..........................................................

..............................................................

కోడి ..........................................................

..............................................................

**(ఉ) కింది పేరా చదవండి.**

ఒక అడవిలో ఒక నక్క ఉండేది. దానికి కొంగమాంసం తినాలని కోరిక. ఒకరోజున దారిలో కొంగ కనిపించింది. కొంగ బావా, మా ఇంటికి రావా! నీకు చేపల పులుసుతో భోజనం పెడతాను అంది. కొంగ నక్క మాటలు నమ్మింది. నక్క ఇంటికి వెళ్లింది. నక్క కొంగను పట్టుకొని తినబోయింది. కొంగ ఎలాగో తప్పించుకొని పారిపోయింది.

కొంగ ఎలా తప్పించుకుంది? ఊహించండి. రాయండి.



..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

..............................................................

ఈ కథకు ఒక పేరు పెట్టండి.......................................

© SCERT not to be republished

# గుణపాఠం

చదువు - ఆనందించు



© SCERT not to be republished

గోపి చాలా అమాయికుడు. ఒకసారి టౌనుకు పోయాడు. ఒక మిఠాయి అంగడిలో అరిసెలు, జిలేబీలు, పకోడీలు చూశాడు. నోరూరింది. వాటిని చూడసాగాడు. అంగడివాడికి కోపం వచ్చింది. "మా వంటకాలు వాసన చూస్తావా? డబ్బు కట్టు" అని అరిచాడు.



రాజు చూశాడు. ఏమిటి గొడవ? అని అడిగాడు. అంగడి వాడు చెప్పాడు. గోపి డబ్బు నేను కడతానులే అన్నాడు రాజు.

రాజు డబ్బుసంచి అంగడివాడి చెవి దగ్గర గలగలలాడించాడు. డబ్బుల చప్పుడు విన్నావు కదా! నీ డబ్బులు నీకు అందాయి, పో! అన్నాడు. అంగడివాడు సిగ్గుతో తల వంచుకొన్నాడు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ